# ఏది రాధా?

రచన :
"శ్రీమతి స్వరాజ్యలక్ష్మి"

హాస్పిటల్‌లోని విజిటింగ్ రూం పేషెంట్లతో నిండి మహా సందడిగా ఉంది. ఒక్కొక్కరిని నెమ్మదిగా, ఓపికతో పరామర్శించి తగిన ట్రీట్‌మెంట్ చేస్తున్నాడు డాక్టర్ హరీష్.

అతని నుదుట చెమట బిందువులు అలసటకు నిదర్శనంగా తొంగి చూస్తున్నాయి. మానవసేవే ఆదర్శంగా పెట్టుకున్న అతని హృదయం ఎంత ఆనందంతో సంతృప్తి చెందుతోందో అతని అందమైన కళ్ళే చాటిచెబుతున్నాయి.

రోగుల కళ్ళల్లో, మాటల్లో కదులాడే కృతజ్ఞతా భావాలు అతని భవితవ్యాన్ని అందంగా ఊహించుకోవడానికి దోహదం చేస్తున్నాయి.

ఒకరి తర్వాత ఒకరు రోగులంతా వెళ్ళిపోయారు మనసులో డాక్టర్ మంచితనాన్ని, ఉదారస్వభావాన్ని దయాహృదయాన్ని మననం చేసుకుంటూ.

అవిరామంగా కృషిచేస్తున్న తనచేతిలోని పెన్‌కి విశ్రాంతినిచ్చి కాసేపు ఊపిరి పీల్చుకుని ప్రక్కనే ఉన్న ట్యాబిల్‌ఫ్యాన్ ఆన్ చేసి కుర్చీవెనక్కి ఒరిగి కళ్ళు మూసుకున్నాడు డాక్టర్ హరీష్.

"మే ఐ కమిన్ డాక్టర్" సన్నగా మధురంగా వినిపించింది స్వరం. చప్పున కళ్ళు తెరచి చూసాడు హరీష్.

ఎదురుగా సుమారు పద్దెనిమిదేళ్ళ ప్రాయంగల పడుచు చిది నవ్వులు చిందిస్తూ రూం తలుపు వద్ద నిల్చుని ఉంది. ఎడమ చేతికి అందమైన వేనిటిబ్యాగ్ తగిలించుకుని రెండుచేతులు కట్టుకుని వయ్యారంగా వంపులుతిరిగి ఉన్న ఆమె ముఖంలో చిలిపిదనం దోబూచులాడసాగింది. బంగారు వన్నెగల ఆమె శరీరం మల్లెపూవులాంటి తెల్లని చీరతో మరింత అందాన్ని సమకూర్చుకుంది.

సంభ్రమాశ్చర్యాలతో అలాగే చూస్తూండిపోయాడు.

ఇది భ్రమా-? లేక నిజమేనా-? ఎవరీ సౌందర్యరాశి? నా దగ్గరకు రావటానికి గల కారణమేమై ఉంటుంది? పోనీ పేషెంట్ అనుకుందామంటే ఆరోగ్యంగా బాగానే ఉండే. మానసికంగా ఏమైనా దెబ్బ తగిలిందేమో సరిసరి అదెలా అవుతుంది.

హాయిగా నవ్వులు చిందిస్తుంటేనూ...

"లోపలకు రావడానికి అనుమతి లేదా డాక్టరుగారూ!"

కాస్త కంఠం పెంచినా ఆ కంఠమాధుర్యం తగ్గలేదు. పెదవుల్లో చిరునవ్వు, కళ్ళల్లో చిలిపిదనం మానిపోలేదు.

తేరుకుని తడబడ్డాడు హరీష్.

"సారీ-! కమిన్..."

"హమ్మయ్య! ఇంత సేపటికి గానీ వినిపించలేదన్న మాట" అంటూనే లోపలకు నడిచి వచ్చింది నగుమోముతో.

కనీసం ముఖపరిచయమైనా లేని ఈవిడ ఇంత చనువుగా ఎలా మాట్లాడగలుగుతుందా అని ఆశ్చర్యపోయాడు. తను కూడా అలా అమితంగా భాషించడానికి మొహమాటపడ్డాడు.

"సారీ అన్నాను కదండి" చిన్నబోయిన కంఠంతో అని "కూర్చోరేం?" అన్నాడు మళ్ళీ. "మీరు కూర్చోమందే కూర్చోవడం మేనర్స్ కాదేమోనని..." అంది అతనికి ఎదురుగా నున్న కుర్చీలో కూర్చుంటూ.

"ఇన్నిసార్లు ఇలా సారీ చెప్పించుకోవడం అన్యాయం" అన్నాడే గానీ అతని మనసు మళ్ళీ ఆలోచనల్లోకి జారిపోయింది.

"ఏమిటీ తన గాంభీర్యత, నిగ్రహత్వం ఎక్కడికి పారిపోయాయి. మనసెందుకిలా కళ్ళెం తప్పిన గుఱ్ఱంలా పరిగెడుతోంది. ప్రతిరోజూ ఎంతో మంది అమ్మాయిలను సాధారణంగా చూస్తూనే ఉన్నా ఎన్నడూ ఇలా తన మది అధీనం తప్పలేదు అనుకుంటూ తన కలవరపాటును కప్పిపుచ్చుకుంటూ గంభీరంగా ఉండటానికి ప్రయత్నం చేస్తున్న అతని చేష్టలకు నవ్వొచ్చిందామెకు. బిడియపడ్డాడతను.

అంతలోకే తమాయించుకుని,

"మీ కేసు చెప్పారు కారు?"

మెల్ల మెల్లగా నీళ్ళు నములుతూ అన్నాడు.

"ఎక్స్‌క్యూజ్ మి నేను వచ్చింది అందుకు కాదు. మీతో కాస్త మాట్లాడాలని......" అంది అతని

మొహంలో ఏమైనా రంగులు మారుతున్నాయేమో పరిశీలిస్తూ.

ఆమె చూపులకు తడబడి తన దృష్టి మరోవైపు సారించాడు హారీష్.

"నాతోనా...?" ఆశ్చర్యంగా అన్నాడు తల త్రిప్పకుండానే.

"అవును. ఏం? అభ్యంతరమా?"

"అబ్బే దానికేముంది" కాస్త ఇబ్బందిగా మొహం పెట్టి కాగితంపై ఏవో పిచ్చిగీతలు రాస్తూ, "చెప్పండి" అన్నాడు.

"అమాయకునిలా ఉన్నాడే" అనుకుంటూ మనసులో నవ్వుకుంది. ఆ నవ్వు ఆమె ముఖంలో విశాలనంగా అందంగా తీర్చిదిద్దినట్లున్న కళ్ళల్లో కన్పించింది హారీష్కు. ఆ ఆకర్షణకు పట్టుకోలేక పోయాడతను.

ఇంతలో ఒక పేషెంట్ వచ్చింది ఒక బాబుతో.

డాక్టర్ తమాయించుకుని,

"ఏమయిందమ్మా"

"జ్వరం డాక్టరు బాబూ. ప్రొద్దుటినుండీ విరేచనాలూ, వాంతులూ అన్నం తినక మూడురోజులయ్యింది. అసలేమీ తింటం లేదు బాబూ!"

ఆ మాతృ హృదయం ఆ చిన్నికుమారుడి క్షేమం కోసం ఎంతగా తపించిపోతోందో ఆ మాటల కంపనతో తెలిసిపోతుంది.

హారీష్ లేచి ఆ నాలుగేళ్ళ కుర్రాణ్ణి బెడ్ పై పరుండబెట్టి పల్స్ చూసాడు. అమితంగా కొట్టుకుంటోంది. టెంపరేచర్ పరీక్ష చేసాడు.

"మైగాడ్!"

"ఎంతుంది డాక్టర్?" అక్కడే ఉన్న ఆ అమ్మాయి ఆతృతగా అడిగింది. "వన్ నాట్ ఫోర్" జవాబు.

ఆ తల్లి భయపడసాగింది వారి మాటలు అర్థంగాక. ఆ భయం గమనించిన డాక్టర్-

"మరేం ఫరవాలేదమ్మా! ఇంజక్షన్ చేస్తాను. రేపటి వరకల్లా, అదే తగ్గిపోతుంది." అంటూనే సిరింజిలోకి మందు ఎక్కించసాగాడు.

ఆమె తన బాబు తలపై వెంట్రుకలు సర్దుతోంది ప్రేమనిండినకళ్ళతో ఆప్యాయంగా చూస్తూ. 'ఒక్కడే కాబోలు' అనుకుంది అక్కడే ఉన్న ఆ అమ్మాయి.

"కాస్త ప్రక్కకు జరగండి" అని అక్కడ తలని మురుతూ నిలుచున్న ఆమెతో అని స్పృహలేకుండా పడిఉన్న ఆ బాలునికి ఇంజక్ట్ చేసాడు.

ఆ పిల్లవాడు ఒక్కసారి కెవ్వుమని అరచి మెల్లగా కళ్ళు తెరవడానికి ప్రయత్నిస్తున్నాడు. అంతసేపూ ఆ మాతృమూర్తి కళ్ళు మూసుకుంది ఆ దృశ్యం చూడలేక.

"బాబూ!" అంటూ అతన్ని ఎత్తుకుంది మెల్లగా.

"ఇదిగో - ఈ మందులు త్వరగా తెచ్చి వాడండి. మూడు పూటులా వేయండి. అన్నట్టు జ్వరం తగ్గేదాకా అన్నం పెట్టకండీ? పళ్ళపాలూ ఇవ్వండి..." అంటూ గబగబా చెప్పుకుపోతున్న హారీష్ ఆమె మొహంలో కనిపించిన దైన్యతకు అర్థం తెలుసుకున్నాడు. చప్పున జేబులోనికి చేయిపోనిచ్చి పదిరూపాయలనోటు తీసి ఆమెకు ఇవ్వపోయాడు. ఆమె కాస్త సంశయించినా




ఎల్లప్పుడూ...

ఒలింపిక్
బ్లూబర్డ్ బనియన్లనే
ఉపయోగించండి.

: తయారించువారు :

ఒలింపిక్ నిట్టింగ్ కంపెని, తిరుపూరు - 638 604

అభిమానాన్ని గెలచిన బీదరికానికే తలవంచి అందుకుందా నోటును. చల్లగా బ్రతుకు నాయినా అని వెళ్ళిపోతున్న ఆమెవైపు జాలిగా చూసాడు అతడు.

"మీరు ఉచితంగా వైద్యం చేస్తారా" ఆశ్చర్యాతిరేకంతో అందామె.

"అంత ఉదారత్వం కాదులెండి. పేషెంట్ల స్తోమతును బట్టి నా ఆత్మకు శాంతిని కల్గించుకుంటాను. అందరికీ ఉచితంగా వైద్యం చేస్తే పొట్ట సరిగా గడవక నాకే ఒక డాక్టరు కావల్సివస్తుంది మరి" అన్నాడు నవ్వుతూ.

అతని వంక ఆరాధనగా చూసింది. ఆమె కళ్లల్లో కనిపించిన ఆ భావనకు ముగ్ధుడయ్యాడు హరీష్. తిరిగి అతనే_

"మీరేమో మాట్లాడానన్నారు_?" ప్రశ్నార్థకంగా కనుబొమలు ముడిచి అన్నాడు.

"అవును. కానీ_మీరిలా బహువచనంతో,_" ఆమె మాట పూర్తి కాకుండానే_

"సారీ_ ఆ ప్రసక్తి నాకంతగా నచ్చదు".

ఆమె చిన్న బుచ్చుకుంది. త్వరలో తమాయించుకుని,

"మీకు అనంతయ్యగారు తెలుసా?"

ఆతృతగా అడిగింది కళ్లు పెద్దది చేసి,

"మీరే అనంతయ్యగారంటున్నారో మరి_? నాకు తెలిసినంతవరకు ఒక అనంతయ్యగారు మెదక్‌లో ఉంటున్నారు."

"అవును వారే." అంటూ కులం కూడా తెలిపింది.

"వారు మీకెలా తెలుసు." ఆశ్చర్యంగా అడిగాడు.

"వారు మా తాతయ్యే లెండి!" చిరునగవుతో అంది.

ఆశ్చర్యంతో ఆలోచనల్లో పడ్డాడు హరీష్,

'ఒక వారం రోజుల క్రితం అనంతయ్యగారొచ్చి తనకో మనమరాలుందని, పేరు మాధవనీ, కాస్త అల్లరి పిల్లనే కొంచం అదీ, ఇదీ మాట్లాడడమే గాక అమ్మానాన్నలను కూడా సంప్రదించి వెళ్లాడు.'

"మీరు మాధవిఅనుకుంటాను" నవ్వుతూ అన్నాడు ఆమె కళ్ళల్లోకి తదేకంగా చూస్తూ. అతని హృదయంలో చెలరేగే ఆరాటానికే నవ్వుకుంది ఆమె.

"మా తాతయ్య చెప్పారా_?"

"అహాఁ, ఒకే మనమరాలు ఒకే మనవడంటూ చెబితేనూ_" తడబాటుతోనే ఆసక్తి కలుపుతూ అడిగాడు.

"అదా సంగతి అందుకనే నన్ను చూడగానే,_ అహాఁ నేను వారి మనమరాలిని చెప్పగానే నేనే మాధవిఅనుకున్నారన్నమాట." "అవును!?"

"మా తాతయ్యకి వెంటాడించే మతి మరుపేనండి. ఎవరితోనైనా ముచ్చటిస్తూ ఒకోక్కసారి ముగ్గురు మనమరాళ్ళనీ, ఇద్దరు మనవలనీ. లేదా మనవరాలింకా పుట్టలేదని అంటాడు అందులో ఇదీ ఒకటి."

నిట్టూర్చాడు. ఆ రోజు అనంతయ్యగారి మాటలతీరు చేరి జ్ఞాపకం చేస్తున్నాడు. ఈవిడ చెబుతున్నది నమ్మ శక్యంగా లేదు.

టైం చూసుకుంటూ, "నన్ను రాధ అంటారండీ" "మాధవి మా సిస్టర్. సంవత్సరం చిన్న" అతని మనసులోని ప్రశ్నకు సమాధానం చెప్పింది.

"మీకిక్కడ బంధువులెవరేనా ఉన్నారా_?"

"ఉన్నారనుకోండి. అయినా నేను కమల అని మా ఫ్రెండ్ మేరేజ్ విషయంగా వచ్చానిక్కడకు. మేరేజ్ మార్నింగే అయిపోయింది. రాత్రికి ఇల్లు చేరుకోవాలి"

"అన్నట్టు మీరు మాధవిని చూడ్డానికి వచ్చే సండే వస్తానన్నారుట కదండి?"

"అవును." అన్నాడు ముభావంగా, కాని అతని హృదయం ఆశానిరాశల మధ్య ఊగిసలాడసాగింది. 'ఎందుకని వెళ్ళాలి? నా కున్న ఒకే ఒక్క మనసును ఈ రాధ దోచుకుంది. తిరిగి ఆ మనసు తను తీసుకోలేడు, అది ఆమెకే అర్పణ. ఇక మనసులోని మనిషిగా ఆ అమ్మాయిని చూడటానికి వెళ్ళాలా ఉహూఁ, వెళ్ళను, వెళ్లలేను' అతని మనసు ఆలోచన సుళ్ళలో తిరుగుతుంది.

"మా తాతయ్య మీకు మాధవి ఫోటో ఇచ్చారా?"

"ఉహూఁ, లేదు" ఇస్తే మిమ్మల్ని చూసి మాధవి వని ఎందుకనుకుంటాను' మనసు మూలిగింది.

"ఇదిగో చూడండి" అంటూ తన బాగ్ లోనుండి ఒక ఫోటో పాస్ పోర్ట్ సైజు తీసి టేబుల్ పై పెట్టింది,

ఆశ్చర్య పోయాడు అనాసక్తిగానే చూసిన హరీష్,

"ఇది...?..."

"నాకు తెలుసు మీ రాశ్చర్యపోతారని. కానీ మాధవి అచ్చు నా పోలికే రంగూ ఒకటే" అందామె అతి మామూలుగా.

"అంటే మీరు కవలలా_" అనేసి ఏదో జ్ఞాపకం వచ్చినట్లుగా నాలిక్కరుచుకున్నాడు అంతలోనే.

"అప్పుడే చెప్పాను కదండీ నా కంటే సంవత్సరం చిన్న అని, చూసిన వాళ్ళంతా కూడా ఇలాగే అంటారు, ఒక్కోసారి మా నాన్నే మాధవిని రాధా అని నన్ను మాధవీ అనీ అంటూ ఒకరికి చెప్పాల్సినవి ఒకరికి చెప్తూ అకనుక చేస్తారు మమ్మల్ని" అంటూ పక పకా నవ్వింది రాధ.

అతనికీ నవ్వక తప్పింది కాదు, ఏదో విషయం తెలుసుకోవాలని మనసు తాపత్రయపడింది.

"మరి మీ పెళ్ళి కాకుండానే..." ఆమె సీరియస్‌గా మారడంతో ఎందుకా ప్రశ్న వేయబోయానా అని కలవర పడాడు.

"నాకు పెళ్ళిచేసుకోవడం ఇష్టం లేదు, పై చదువులు చదవాలని ఉంది"

"ఇప్పుడేం చదువుతున్నారు" అనవసరంగా వేశానేమో ప్రశ్న అనుకుంటూనే అప్రయత్నంగానే అన్నాడు హరి.

"బియస్సీ పరీక్షలు వ్రాశాను,' మరి నే వెళ్ళొస్తానండీ' అంటూ లేచింది,

(సశేషం)

---


FORM IV (Rules 8)

## STATEMENT ABOUT OWNERSHIP OF "KATHANJALI" (Telugu)

As Prescribed in the Registration of Newspaper (Central Rules) 1965

| | | |
|---|---|---|
| 1. Place of publication | - | 10, Murugesa Mudali St., Madras-1 |
| 2. Periodicity | - | Monthly |
| 3. Printer's Name | - | G. Kulasekaram |
| Nationality | - | Indian |
| Address | - | 47 & 49, Badrian St., Madras-1 |
| 4. Publisher's Name | - | A. N. Raghavachar |
| Nationality | - | Indian |
| Address | - | 10, Murugesa Mudali St., Madras-1 |
| 5. Editor's Name | - | A. N. Raghavachar |
| Nationality | - | Indian |
| Address | - | 10, Murugesa Mudali St., Madras-1 |
| 6. Name and address of individuals who own the Newspaper and partners of share--holders holding more than one percent of the total capital. | | A. N. RAGHAVACHAR (Sole Proprietor) |

I, A. N. Raghavachar, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

A. N. RAGHAVACHAR
Signature of publisher

Date : 1-4-1979

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali Street, Madras-600001.
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47 & 49, Badrian Street, Madras-600001.